మీకోసం

కూకట్‌పల్లి జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జల మండలి పరిధిలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమున్నా సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లను నేరుగా లేదా ఫోన్‌లో కూడా సంప్రదించొచ్చు.

● అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి	- 9989991064
● సబ్ డివిజన్-కూకట్‌పల్లి డీజీఎం తమ్మినేని నాగప్రియ	- 9989996001
● కూకట్‌పల్లి మేనేజర్ మహ్మద్ అమీరుద్దీన్	- 9989991117
● భాగ్యనగర్ మేనేజర్ సీహెచ్ ప్రశాంతి	- 9154866649
● వివేకానందనగర్ మేనేజర్ ఆర్.ప్రియాంక	- 9154866653
● యల్లమ్మబండ మేనేజర్ కె.జాన్సీ	- 9154866654
● సబ్ డివిజన్.. భరత్‌నగర్ డీజీఎం దువ్వూరి శిరీష	- 7337349723
● మూసాపేట్ మేనేజర్ ఎస్.సలోమి	- 7331185774
● భరత్‌నగర్ మేనేజర్ దువ్వూరి శిరీష	- 7337349723
● మోతీనగర్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	- 9154866652
● గాయత్రినగర్ మేనేజర్ పారాస అన్వేత్ కుమార్	- 8790011922
● సబ్ డివిజన్.. కేపీహెచ్‌బీ డీజీఎం ఎండీ షంషీర్	- 9989992496
● బాలానగర్ మేనేజర్ రౌత్ అనిల్ కుమార్	- 9154866650
● కేపీహెచ్‌బీ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి	- 9154297408
● బాలాజీనగర్ మేనేజర్ ఎం.వైష్ణవి	- 9154866651
● హస్మత్‌పేట్ మేనేజర్ టి.తేజస్వి	- 9154297401

నేడు ఎక్సైజ్ వాహనాల వేలం

బాలానగర్, నవంబర్ 18(ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్టు బాలానగర్ ఎక్సైజ్ సీఐ డి.వేణుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 11 గంటలకు బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మేడ్చల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలను వేలం ఉంటుందని సీఐ చెప్పారు. వేలంలో పాల్గొనగోరు వారు రెండు వేల రూపాయల డీడీని, ఏదైన గుర్తింపు కార్డును వెంట తీసుకుని రావాలని ఆయన సూచించారు. వివరాల కోసం 8712658739, 9492460840, 9966636967 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

27న అంబేడ్కర్ వర్సిటీలో వంటా వార్పు



అంబేడ్కర్ వర్సిటీలో నిరసన వ్యక్తం చేస్తున్న వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి నేతలు, ఉద్యోగులు

హైదరాబాద్‌సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి అంబేడ్కర్ వర్సిటీలో భూ కేటాయింపు లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న వర్సిటీలో 'వంటా వార్పు' కార్యక్రమం నిర్వహించనున్నట్టు వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) చైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్దే తెలిపారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పది ఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ)కు కేటాయించాలనే ప్రభుత్వ లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూబ్లీహిల్స్ వర్సిటీ ఆవరణలో సోమవారం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో 60 రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. నిరసనలో జేఏసీ నేతలు ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ. ఆనంద్ పవార్, ప్రొ.చంద్రకళ, డా.ప్రమీలా కౌతావత్, ప్రొ.మేరీ సునందా, కాంతం ప్రేమ్ కుమార్, బ్రహ్మానంద నాయుడు, డా.అవినాష్, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నేతలు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

● పీఆర్ఆర్‌డీ డైరెక్టర్‌కు వినతి

హైదరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామకార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ జి.సృజనను తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు సోమవారం పీఆర్ఆర్‌డీ కార్యాలయంలో టీజీపీఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, ఇ.శ్రీనివాస్ తదితురులు డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఔట్‌సోర్సింగ్ విధానంలో కాకుండా రెగ్యులర్‌గా నియామకాలు జరపాలని అందులో పేర్కొన్నారు. జనాభా, ఆదాయం ప్రాతిపదికగా రాష్ట్రంలోని 12,962 గ్రామ పంచాయతీలను గ్రేడ్ 1,2,3,4 గ్రేడులుగా.. పునర్వ్యవస్థీకరణ జరిపి సర్వీసు నిబంధనల్లో మార్పు చేయాలని, కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన సెక్షన్లలో ఇబ్బందికరంగా ఉన్న సెక్షన్లకు కొన్ని సవరణలు చేయాలని తెలిపారు. వీటితో పాటు కార్యదర్శులు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన 21 అంశాలను సూచిస్తూ.. ప్రభుత్వం ద్వారా వాటి పరిష్కారం కోసం కృషిచేయాలని వారు కోరారు.

కార్తీక వనభోజనం



కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కార్తీక వనభోజనాలు వ్యక్తుల మధ్య స్నేహసంబంధాలను పెంపొందిస్తాయని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ పీవీఎన్‌క్లేవ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజన మహోత్సవంలో పాల్గొని నిర్వాహకులతో కలిసి సందడి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

66 గజాలు.. 6 అంతస్తులు!



ఈడబ్ల్యూఎస్ 66 గజాల్లో నిర్మాణంలో ఉన్న 6 అంతస్తుల పేక మేడ

- కేపీహెచ్‌బీలో టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండలతో పేక మేడలు..
- 10 అడుగుల రోడ్లలో హాస్టళ్ల ఏర్పాటు
- ప్రమాదం జరిగితే అంతే!
- స్థానికులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్ వీకర్ సెక్షన్) 66గజాల్లో ఓ చిన్నపాటి కుటుంబం ఉండడం ఒకే.. ఇప్పుడు అదే స్థలంలో ఆరు అంతస్తుల పేక మేడలు ఇబ్బడి ముబ్బడిగా నిర్మిస్తున్నారు. ఇవన్నీ కూడా జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తుండడం గమనార్హం. ఏదైని ప్రమాదం సంభవిస్తే బయట పడడానికి కూడా వీల్లేదు. అత్యవసరం నిమిత్తం ఆయా గల్లీల్లోకి ఫైరింజన్ కూడా వెల్లదు. ఇంత ప్రమాదం పొంచి ఉందని తెలిసినా అధికార యంత్రాంగనికి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో ఆయా ప్రాంతాల నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూకట్‌పల్లి జోన్‌కు ఐఏఎస్ ఉన్నా ఆయన క్షేత్రస్థాయిలో జరిగే వాటిపై దృష్టిపెట్టకపోవడంతో కింది స్థాయి అధికారులు, సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా సాగుతోంది.

ఆరు అంతస్తుల పేక మేడలు..


66గజాల్లో ఆరు, ఏడు అంతస్తులు నిర్మిస్తూ హాస్టళ్లకు అద్దెకిచ్చి వేరే చోట నివాసాలకు వెళ్లిపోవడం ఇప్పుడు సర్వసాధారణమైందని చెప్పొచ్చు. ఇప్పటి వరకు 40, 30 అడుగుల రోడ్డులో మాత్రమే ఉండే వసతి గృహాలు.. బైక్‌లు కూడా వెళ్లలేని గల్లీలకు వందల మంది విద్యార్థులకు పేక మేడలు నిర్మిస్తుండడంతో సొంత ఇంటిలో ఉం డే పలువురు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉన్న గోడనే వాడుకోడం

ఒక్కో ఇంటికి కనీసం గోడ కూడా నిర్మాణం చేసుకోవడం లేదు. అన్నింటినీ కలిపి గాలి, వెలుతురు కోసం స్థలం వదలడం అటు ఉంచితే ఎవరి ఇంటికి వారు గోడలు కూడా నిర్మించుకోకుండా పక్కన ఉన్న భవనం గోడనే వాడుకోడం పరిపాటిగా మారింది. హాస్టళ్ల కోసం ఆరు, ఏడు అంతస్తుల పేక మేడలు నిర్మించి వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులకు ఆవాసం కల్పిస్తున్నారు. దీంతో ఆయా గల్లీలో బైక్ పార్కింగ్ అలా ఉంచితే ఆ మార్గంలో రాకపోకలు సాగించడమే కష్టంగా ఉందని చెప్పొచ్చు. ఒక్కో ఈబ్ల్యూఎస్‌కు కుటుంబం నివాసం ఉంటే రూ. 8నుంచి 10వేలు అద్దె.. అదే హాస్టల్‌కు ఇస్తే నెలకు రూ. 1.2లక్షల వరకు వస్తుంది. దీంతో ఇప్పటి వరకు ఎంతో కలిసి మెలసి ఉన్న వారు సైతం అద్దె కోసం కక్కుర్తిపడి అక్కడ నివాసం ఉండే వారు ఎన్ని చెప్పినా పట్టించుకోకుండా అమ్ముకోవడం లేదా హాస్టల్ కోసం పేక మేడలు నిర్మిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హాస్టళ్లు వద్దంటూ ఆందోళన చేస్తున్న ఈడబ్ల్యూఎస్ గృహాల నివాసితులు



ఇన్‌సెట్‌లో నోటీసు

స్థానికుల గోస వినేదెవరు?

కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు నుంచి రెండో రోడ్డు వరకు మధ్యలో ఉన్న ఈడబ్ల్యూఎస్ గృహాల్లో ఇప్పుడు సామాన్య ప్రజలు నివాసం ఉండడం కష్టంగా మారింది. మూడు రోడ్డులో గల్లీల్లో ఉన్న ఈడబ్ల్యూఎస్ గృహాల మధ్య హాస్టళ్లు ఏర్పాటు చేయొద్దని పదుల సంఖ్యలో స్థానికులు కొన్ని నెలలుగా మొరపెట్టుకుంటున్నా ఆలకించే నాథుడే కరువయ్యారు. ఆదివారం కూడా ప్లకార్డులు చేతబూని ఉన్న హాస్టళ్లను తొలగించడంతో పాటు కొత్తగా కట్టే పేక మేడల్లో వసతిగృహాలు ఏర్పాటు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆందోళన చేశారు.

ప్లాన్ ఒకటి.. నిర్మాణం మరోలా..

జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి తీసుకునే ప్లాన్ ఒకటి.. క్షేత్రస్థాయిలో నిర్మాణం చేసే ప్లాన్ మరొకటి. తెరవెనుక అంతా టౌన్‌ప్లానింగ్ అధికారులే ఉండి నడిపిస్తున్నారు. జీహెచ్‌ఎంసీకి రావాల్సిన నిధులకు గండి కొడుతూ అందిన కాడికి దండుకుంటున్నారనే విమర్శలున్నాయి. ఆర్కిటెక్చర్స్‌ను కూడా టౌన్‌ప్లానింగ్ అధికారులే సమకూరుస్తున్నారనే సమాచారం. వాళ్లు ఎంత అడిగితే అంత ఇవ్వండి.. వారి సూచనల మేరకు మీరు ఇళ్లు ఎన్ని ఫ్లోర్లు అయినా నిర్మించుకోండి.. మేము అడిగినంత ఇచ్చుకుంటే ఒకే.. లేదంటే మాకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే కూల్చివేతల్లో మీదే ఉండదని ముందే హెచ్చరిస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.27, వంకాయ రూ.45, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.60, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ. 31, బీన్స్ రూ.53, క్యారెట్ రూ.65, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.60, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.55, క్యాప్సికం రూ.65, ఆలుగడ్డ రూ.37, కీర రూ.18, దోసకాయ రూ.33, సొరకాయ రూ.25, పొట్లకాయ రూ.18, కంద రూ.45, ఉల్లి పొరక రూ.47, ఉల్లిగడ్డ రూ.40, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామ గడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.40, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.14-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.80, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ. 70, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కోసం మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

భాగ్యనగర్ సెక్షన్ పరిధిలో..

హైదర్‌నగర్: టీజీఎస్‌పీడీసీఎల్ భాగ్యనగర్ సెక్షన్ పరిధిలో ఫీడర్ మరమ్మతులు కోసం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు భాగ్యనగర్‌కాలనీ, జయానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇళ్లలో సమగ్ర కుటుంబ సర్వే



ఎమ్మెల్యే కృష్ణారావు ఇంట్లో సమగ్ర కుటుంబ సర్వేలో డీసీ హరి కృష్ణయ్య,



ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ ఇంట్లో సమగ్ర కుటుంబ సర్వే

హైదర్‌నగర్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ ఇళ్లలో ఆదివారం కూకట్‌పల్లి సర్కిల్ జీహెచ్‌ఎంసీ అధికారులు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. డీసీ హరి కృష్ణయ్య పర్యవేక్షణలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సర్వే వివరాలను వివరించి వారు చెప్పిన సమాధానాలను బుక్‌లెట్‌లో రాసుకున్నారు. ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లెన్స్ ప్రకారం సర్వే చేస్తున్నామని ప్రజాప్రతినిధులకు డీసీ చెప్పారు. స్టార్ గుర్తు ఉన్నవి మాత్రమే అడుగుతున్నామని, మిగతా వాటి గురించి చెప్పాలా? లేదా అన్నది వారి నిర్ణయానికే వదిలేస్తున్నామని, సర్వేవల్ల ప్రజలకు ఉపయోగం ఉంటుందని డీసీ విపులంగా వివరించారు.

ప్రజావాణిలో ముగ్గురే ముగ్గురు!



జోనల్ కార్యాలయంలో ప్రజావాణికి హాజరైన ముగ్గురే అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి మొక్కుబడిగా నిర్వహించడం పరిపాటిగా మారింది. ఒక్కో ఫిర్యాదు దారుడు సర్కిల్స్ చుట్టూ తిరిగినా పరిష్కారం కాకుంటేనే జోనల్ కార్యాలయానికి వస్తాడు. ఏదో ప్రభుత్వం చెప్పింది కాబట్టే ప్రజావాణి నిర్వహిస్తున్నారే తప్ప ఇక్కడికి వచ్చిన దరఖాస్తుల్లో ఎన్నింటికి ఎంత వ్యవధిలో పరిష్కారం చూపారంటే సమాధానమే ఉండదు. జోన్‌కు వచ్చిన దరఖాస్తు దారులను సైతం మళ్లీ సర్కిల్ కార్యాలయాలకు వెళ్లాలని సూచించడంతో అక్కడ పరిష్కారం కావడం లేదనే కదా మీ వద్దకు వచ్చిందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. 10.30 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రజావాణిలో 11 గంటల వరకు ముగ్గురంటే ముగ్గురే అధికారులు కూర్చొని ఉండడం గమనార్హం. అన్నీ విభాగాల అధికారులు ప్రజావాణిలో ఉండాలని ఆదేశాలు ఉన్నా అడిగే వారు లేకపోవడంతో ఇష్టారాజ్యమైందని చెప్పొచ్చు.

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



రవాణాశాఖ కమిషనర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వెంకటేశం, ప్రవీణ్, శ్రీకాంత్, సత్తిరెడ్డి అశోక్, సలీం, మీర్జా రఫత్‌బేగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో రవాణాశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. అలాగే ఓలా, ఉబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్లను నిషేధించాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు దానిని సాధారణ మరణాలకు వర్తింపజేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఫతేనగర్, నవంబర్ 18(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధి పార్థివ్‌వాడలో రూ.50 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టి పూర్తయిన స్కూల్ భవనాన్ని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రూ. 15 లక్షలతో మరమ్మతు, ఆధునికీకరణ పూర్తి చేసిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్కూల్ భవనానికి నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎంతో సుందరంగా స్కూలు నిర్మాణం పూర్తి చేయించామని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూతాడి రాములు, డివిజన్ నాయకులు కంచి భిక్షపతి, మహేందర్, కుక్కల రాము తదితరులు పాల్గొన్నారు.



● ఎల్లమ్మబండ దత్తాత్రేయకాలనీలో నాగలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం పూజల్లో పాల్గొని హారతి తీసుకుంటున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

- హైదర్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి)

కూలీల అడ్డాల్లో రూ.5 భోజనం పెట్టాలి



సమావేశమైన సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): అడ్డా కూలీలకు అనుకూలంగా ఉండే ప్రాంతాల్లో రూ. 5 భోజన కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, ప్రతి ఒక్క కార్మిక కుటుంబానికి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి ఎం.దావీద్, గంగన్న, జిరాములు, పెంటయ్య, లక్ష్మయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

● 10 కిలోల సరుకు స్వాధీనం



ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

అల్వాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ నుంచి అల్వాల్‌కు గంజాయి తెచ్చి అమ్ముతున్న ముగ్గురు పాత నేరస్థులతోపాటు కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అల్వాల్ ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ ప్రాంతానికి చెందిన శేఖర్(28), రవినాయక్(25), మధుసూదన్(25) ఏపీలోని అరకు నుంచి 10 కిలోల గంజాయిని నగరానికి తెచ్చారు. తెచ్చిన సరుకును ఆదివారం రాత్రి గ్రీన్‌ఫీల్డ్ కాలనీలోని నారాయణ స్కూల్ సమీపంలో ఉన్న మైదానంలో బోయిన్‌పల్లి హస్మత్‌పేట్‌కు చెందిన కల్యాణ్(23), రాజు(24), నరేష్(25)కు విక్రయిస్తున్నారు. విషయం తెలియడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విక్రయిస్తున్న నిందితులతోపాటు కొనుగోలు చేస్తున్న వారిని మొత్తం ఆరుగురిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ముహూర్తం డిసెంబరు 2

- జేఎన్‌టీయూలో రూ. 50 కోట్లతో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ బిల్డింగ్
- సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభించేందుకు అధికారుల ఏర్పాట్లు



ప్రారంభానికి సిద్దంగా ఉన్న గోల్డెన్ జూబిలీ భవనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూలో రూ. 50 కోట్లతో నిర్మించిన గోల్డెన్ జూబిలీ భవనం ప్రారంభోత్సవానికి ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. డిసెంబరు 2న ఈ ఐకానిక్ బిల్డింగ్‌ను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. గత శనివారం డైరెక్టర్లతో జరిగిన సమావేశంలో ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ మాట్లాడుతూ.. భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్, చీఫ్ ఇంజనీర్లకు ఆదేశాలిచ్చారు. అంతేకాకుండా భవనం వద్దకు వెళ్లి ప్రస్తుత స్థితిగతులను ఇన్‌చార్జి వీసీ స్వయంగా పరిశీలించారు. వాస్తవానికి జేఎన్‌టీయూ ఏర్పడి 50 ఏళ్ల(గోల్డెన్ జూబిలీ) పూర్తయిన సందర్భంగా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం రూ. 36 కోట్లతో చేపట్టిన ఐకానిక్ బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణపనులు పూర్తయి తుది దశకు చేరుకునే సరికి అంచనా వ్యయం రూ. 50 కోట్లకు చేరుకుంది. మాజీ వీసీ కట్టా నర్సింహారెడ్డి హయాంలో నిర్మించిన ఈ భవనం మే నెల మొదటి వారంలో ప్రారంభించాలని అనుకున్నప్పటికీ, సాధారణ ఎన్నికల కోడ్ కారణంగా ఆ భవనం ప్రారంభానికి నోచుకోకుండానే ఆయన పదవీకాలం ముగిసింది. ఆపై ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో జూలై 13న జరిగిన సమావేశం సందర్భంగా జేఎన్‌టీయూకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డితో గోల్డెన్ జూబిలీ భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినా, ప్రోటోకాల్ సమస్యతో ఆ కార్యక్రమం అర్ధాంతరంగా ఆగిపోయింది. తాజాగా డిసెంబరు 2న ప్రారంభానికి మరోమారు ముహూర్తం ఖరారు కావడంతో వర్సిటీ ఉన్నతాధికారులు ఆ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

అందుబాట్లోకి రానున్న 1.36 లక్షల చ.అడుగుల స్పేస్

ఈ భవనంలోని ఒక్కో అంతస్తులో 17వేల చదరపు అడుగుల చొప్పున మొత్తం 8 అంతస్తుల్లో కలిపి 1.36లక్షల చదరపు అడుగుల స్పేస్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు అందుబాట్లోకి రానుంది. ఐకానిక్ భవనంలో సింహభాగం.. ఇంటర్ డిసిప్లినరీ అకడమిక్ రీసెర్చ్ అవసరాలకు వినియోగించాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. అలాగే, ఇందులోనే ఆదానీ కోనెక్స్ సంస్థ రూ.5కోట్లతో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు జేఎన్‌టీయూతో ఆ సంస్థ ఆరునెలల క్రితమే ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒక అంతస్తును కేటాయించనున్నారు. అలాగే, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) సౌజన్యంతో బీటెక్ స్పేస్ టెక్నాలజీ కోర్సును జేఎన్‌టీయూ నిర్వహించాలని భావించింది. ఈమేరకు మరొక అంతస్తును ఇస్రోకు కేటాయించాలని నాడు జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. మిగిలిన అంతస్తులను ఏ విధంగా వినియోగంలోకి తేవాలనే అంశంపై వర్సిటీ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎట్టకేలకు గోల్డెన్ జూబిలీ భవనం అందుబాట్లోకి వస్తుండడంతో సువిశాలమైన తరగతి గదులు, ల్యాబొరేటరీలు, ఇతర సదుపాయాలు తమకు చేరువ కానున్నాయని విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



విగ్రహ పునఃప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ

మియాపూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహ పునఃప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. ఆంజనేయస్వామికి నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్య నిర్వాహకులు వినోద్‌రావు, నాయకులు బాలింగ్ గౌతం గౌడ్, సంజీవరెడ్డి, ప్రసాద్, యాదగిరి గౌడ్, శ్రీధర్, శంకర్, ప్రభాకర్, వెంకటేష్, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేస్తున్న కమ్మ సంఘం ప్రతినిధులు

విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

మియాపూర్, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): చేతన ఫౌండేషన్ చైర్మన్ వేనిగళ్ల రవికుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా మియాపూర్, మక్తా మహబూబ్ పేట్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను కమ్మ సంఘం సభ్యులు సోమవారం పంపిణీ చేశారు. 10వ తరగతి పరీక్షలు రాయబోయే సుమారు 350 మంది విద్యార్థులకు కిట్లను అందజేశారు. అమెరికాలో నివాసం ఉంటున్న ప్రవాస భారతీయుడు వెనిగళ్ల రవి కుమార్‌కు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షుడు లీలా ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు డీఎస్ఆర్ కె.ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. గోపన్‌పల్లిలోని అవంతిక గోదావరి అపార్టుమెంట్ వద్ద రూ.49.73 లక్షలతో జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన సోమవారం పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, నాయకులు కిరణ్, భానుప్రకాష్, అపార్టుమెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



డా.బి.ఆర్ అంబేడ్కర్ వర్సిటీలో నిరసన వ్యక్తం చేస్తున్న వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి నేతలు, ఉద్యోగులు

27న అంబేడ్కర్ వర్సిటీలో వంటా వార్పు

హైదరాబాద్‌సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి అంబేడ్కర్ వర్సిటీలో భూ కేటాయింపు లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న వర్సిటీలో 'వంటా వార్పు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) చైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్డే తెలిపారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పది ఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఎ.ఎఫ్.ఎ.యూ)కు కేటాయించాలనే ప్రభుత్వ లేఖను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూబ్లీహిల్స్ వర్సిటీ ఆవరణలో సోమవారం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో 60 రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. నిరసనలో జేఏసీ నేతలు ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ. ఆనంద్ పవార్, ప్రొ.చంద్రకళ, డా.ప్రమీలా కౌతావత్, ప్రొ.మేరీ సునందా, కాంతం ప్రేమ్ కుమార్, బ్రహ్మానంద నాయుడు, డా.అవినాష్, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నేతలు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వివాహిత మృతి?

గాజులరామారం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం పాండుబస్తీకి చెందిన గణపతి, లావణ్య(21) దంపతులు. కుటుంబ సభ్యులతో కలిసి బతుకుదెరువు కోసం శ్రీకాకుళం జిల్లా నుంచి నగరానికి వలసొచ్చి పాండుబస్తీలో నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం భర్త గణేష్ డ్యూటీకి వెళ్లగా ఇంట్లో అత్త, కోడలు ఉన్నారు. అత్తాకోడళ్ల మధ్య మాటమాట పెరిగి ఘర్షణ పడ్డారు. దీంతో మనస్థాపానికి చెందిన లావణ్య ఫ్యానుకు ఉరేసుకుంది. ఆమె ఆత్మహత్యపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సూరారం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువుల పరిరక్షణ అందరి బాధ్యత

- హైడ్రా కమిషనర్ రంగనాథ్



అధికారులతో కలిసి చెరువును పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

చందానగర్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సహజవనరులను ప్రజలకు ఉపయోగపడే విధంగా చెరువులను సుందరీకరించడం ప్రస్తుతం అవసరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఇటీవల గ్రేటర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చెరువుల సుందరీకరణ అంశంపై ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి అధికారులు చందానగర్ సర్కిల్ పరిధిలోని బచ్చెకుంట, రేగుల కుంట చెరువుల సుందీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ మేరకు రంగనాథ్ సోమవారం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల సుందరీకరణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, కార్పొరేటర్ల సహాయ సహకారాలతో బైరెడ్డి ఫౌండేషన్ సహకారంతో సుందరీకరణ పనులు చేపట్టి, పూర్తి చేయడం హర్షనీయమన్నారు. గ్రేటర్ పరిధిలోని అన్ని చెరువులను సుందరీకరణ పనులు చేపడితే ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో మొట్టమొదటి సారిగా చెరువుల సుందరీకరణ పనులను స్వచ్ఛంద సంస్థల సహకారంతో పనులను చేపట్టిన ఘనత ఎమ్మెల్యే గాంధీకి దక్కిందన్నారు. మరిన్ని చెరువుల అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

బచ్చుకుంట చెరువు సుందరీకరణతో పరిసర ప్రాంతకాలనీ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో లక్ష దీపోత్సవం

ఖేల్‌కాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా బెల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు, లక్ష దీపోత్సవం కనులపండువగా జరిగాయి. దేవాలయ ప్రాంగణమంత దీపాల వెలుగులతో విరాజిల్లింది. పెద్దమ్మ తల్లికి నిత్యపూజలలో పాటు అమ్మ వారి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.





దేవాలయ ప్రాంగణంలో వెలిగించిన దీపాలు

ఉద్యోగాల్లో మహిళలకు సమానావకాశాలపై

యాక్సెల్‌హరేట్ 2024 సదస్సు

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలకు సంబంధించిన కెరీర్ కమ్యూనిటీ హర్‌కీ, మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన యాక్సెల్‌హరేట్-2024 సదస్సు మంగళవారం ముగిసింది. పలు సంస్థల హెచ్ఆర్ మేనేజర్లు, డైవర్సిటీ ఈక్విటీ అండ్ ఇన్‌క్లూజన్ (డీఈఐ), బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్న ఈ సదస్సులో వక్తలంతా సమాన అవకాశాలు కలిగిన పని ప్రదేశాలను రూపొందిస్తామని వెల్లడించారు. ఈ సదస్సులో 'విధానాల నుంచి ఆచరణ వరకూ కార్యక్షేత్రాలను మహిళలకు అనుకూలంగా తీర్చిదిద్దడం' వంటి అంశాలపై చర్చా కార్యక్రమాలనూ నిర్వహించారు. ఈ సందర్భంగా హర్‌కీ వ్యవస్థాపకురాలు, సీఈఓ నేహా బగారియా మాట్లాడుతూ ప్రతి మహిళా తన కెరీర్‌ను ప్రారంభించడం, పునః ప్రారంభించడం, ఎదిగేందుకు సిద్ధంగా ఉందని తాము నమ్ముతుంటామన్నారు. ఆమె కెరీర్ పరంగా మాత్రమే కాదు ప్రతి రంగంలోనూ ఎదిగేందుకు తగిన తోడ్పాటునందించాల్సి ఉందన్నారు. సదస్సులో భాగంగా డైవర్సిటీ బెంచ్‌మార్కింగ్ రిపోర్ట్ 2023-24ను విడుదల చేశామన్నారు.

ఈ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో తిరిగి చేరిన మహిళల కోసం దాదాపు 65% కంపెనీలు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. అలాగే 72% సంస్థలు నాయకత్వ బాధ్యతలలో మహిళలను నిలిపేందుకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు.

ఆరోగ్య ఇండియాకు సిరిధాన్యాలు అవసరం

- పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ



హెల్త్ టాక్‌లో పాల్గొన్న డాక్టర్ ఖాదర్ వలీ, ప్రతినిధులు

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య ఇండియాకు సిరి ధాన్యాల అవసరం ఉందని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో ఎస్కీ, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'హెల్త్ టాక్' అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. మనిషికి నిత్యం కావాల్సిన ఆహార పదార్థాలను సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేసుకుంటే చక్కటి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే వీలు కలుగుతుందన్నారు. తద్వారా మనిషి ఆరోగ్యంగా, బలంగా ఉంటాడన్నారు. కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు అనే ఐదు రకాల సిరిధాన్యాలు పురుద్ధరణ ఆరోగ్య ఇండియాకు అవసరమన్నారు. కొర్ర బియ్యంతో గంజి తాగడమే కాదు ఉప్మా, గారెలు, దోశలతో మధుమేహ రోగులకు బాగా పని చేస్తుందన్నారు. దేశంలో అనేక రోగాలకు మనం తీసుకుంటున్న ఆహారమే కారణమన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్కీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ తాను 2018 నుంచి సిరి ధాన్యాలు ఆహారంగా తీసుకుంటున్నానని తెలిపారు. దీని ద్వారా 75 సంవత్సరాల వయస్సులోను తనకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు లేవన్నారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ సిరి ధాన్యాల ఆవశ్యకతను ప్రపంచానికి తెలియజేసిన డాక్టర్ ఖాదర్ వలీ తమ కళాశాలకు విచ్చేసి ప్రసంగించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలు శాఖలకు చెంది ప్రముఖులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- ట్రాఫిక్ ఉల్లంఘునులపై కఠిన చర్యలు
- సీటి ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్



ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): యథేచ్ఛగా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతీ ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం టి.టి.ఐ (ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) బేగంపేట్‌లో ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశంపై అవగాహన కలిగించారు. చాలామందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 'రోడ్ మీద ఫుట్‌పాత్ లేనప్పుడు కుడి వైపున మాత్రమే నడవాలి. దాని వలన ఎదురు వచ్చే వాహనాలను గుర్తించి ప్రమాదాలను నివారించవచ్చు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదు. మద్యం తాగిన వారు ఆటో లేదా ఏదైనా ట్రాన్స్‌పోర్టు వాహనంలో వెళ్లాలని' అన్నారు. అలా చేయడం వల్ల వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉంటారని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ చెప్పారు. మద్యం మానివేయడం మంచిదని దాని వలన కుటుంబంలో, సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా మాత్రమే కాకుండా అవగాహనా కార్యక్రమాల ద్వారా కూడా ట్రాఫిక్ ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించారు. ప్రతి సిటిజెన్‌కు ట్రాఫిక్ నియమాలు, నిబంధనల గురించి తప్పకుండా తెలిసి ఉండాలన్నారు.

కార్యక్రమములో సుమారు 250 మంది ట్రాఫిక్ ఉల్లంఘన దారులు, నార్త్‌జోన్ ఏసీపీ జి.శంకరాజు, బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ వి.రాంచందర్, బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య, సిబ్బంది అయాన్, కృష్ణ, హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్‌సాగర్, సూపర్‌వైజర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తారానగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ, ఆరంభ టౌన్‌షిప్ అపార్టుమెంట్స్, పాపిరెడ్డి కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తారానగర్ ఏఈ సుమన్ తెలిపారు. అదేవిధంగా నల్లగండ్ల సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఆదర్శ్ నగర్, నెహ్రూ నగర్, గోపీనగర్, దూబే కాలనీ, సాంటా మేరియాస్కూల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఉదయం 11.30 నుంచి 1.30 గంటల వరకు గుల్‌మోహర్ పార్కు, జీహెచ్ఎంసీ ఆఫీస్, ఆలిండ్ కంపెనీ, నేతాజీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని నల్లగండ్ల సబ్ స్టేషన్ ఏఈ వెంకట్రామ్ రెడ్డి తెలిపారు.

ఘనంగా సత్యసాయి బాబా జయంతి



ప్రవచనాలు చెబుతున్న డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు

ఖేల్‌కాలనీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి 99వ జయంతి సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న జయంతోత్సవాల్లో భాగంగా సోమవారం నిత్యసేవలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. శ్రీసాయి గాయత్రీ పారాయణం, తండులార్చన, మహిళలచే శ్రీ దుర్గాసప్తశతి పారాయణం జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించిన రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మేళతాళాల నడుమ కాలనీ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక హారతి ఉత్సవం జరిగింది. సమాజంలో శాంతి స్థాపన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి. సమాజంలో శాంతి స్థాపన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీనివాసరావు పేర్కొన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి మందిరంలో ఏర్పాటు చేసిన సత్యసాయి తత్వం.. సేవ విశిష్టతపై ప్రవచనం చేశారు. ఉన్నతమైన లక్షణాలు అవలంబించాలని, పురాణాలపై అవగాహన కల్పిస్తూ చిన్నారులకు దేశ ఔనత్యాన్ని గౌరవించే విధంగా తీర్చిదిద్దాలన్నారు.

పాలపిట్ట ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయండి

- వాటర్‌బోర్డు ఈడీ మయాంక్ మిట్టల్

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25 లోపు శేరిలింగంపల్లి పరిధిలో పాలపిట్ట ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయాలని ఈడీ మయాంక్ మిట్టల్ ఆదేశాలిచ్చారు. వాటర్‌బోర్డు ఎస్టీపీల ప్రాజెక్టు, ప్యాకేజీ-3లో భాగంగా నిర్మిస్తున్న పాలపిట్ట ఎస్టీపీపై సోమవారం ఈడీ మయాంక్ మిట్టల్ సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీపీ సివిల్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన ఎలక్ట్రో మెకానికల్ పనులను సైతం పూర్తి చేయాలని సూచించారు. పనులు వేగవంతమయ్యేందుకు అవసరమైతే కార్మికుల సంఖ్యను రెట్టింపు చేయాలని, పనులు జరిగేటప్పుడు రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. సుందరీకరణ కోసం గార్డెనింగ్, ల్యాండ్‌స్కేప్ పనులు చేపట్టాలని, త్వరగా నిర్మాణ పనుల్ని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. సమావేశంలో ఎస్టీపీ సీజీఎం పద్మజ, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



రవాణాశాఖ కమిషనర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వెంకటేశం, ప్రవీణ్, శ్రీకాంత్, సత్తిరెడ్డి అశోక్, సలీం, మీర్జా రఫత్‌బేగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో రవాణాశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ఆటోడ్రైవర్లను ఆదుకోవాలన్నారు. అలాగే ఓలా, ఉబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్లను నిషేధించాలని, ఆటోలకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు దానిని సాధారణ మరణాలకు వర్తింపజేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

గ్రామకార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

- పీఆర్ఆర్‌డీ డైరెక్టర్‌కు కార్యదర్శుల వినతి

హైదరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ జి.సృజనను తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. సోమవారం పీఆర్ఆర్‌డీ కార్యాలయంలో టీజీపీఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, ఇ.శ్రీనివాస్ తదితురులు డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఔట్‌సోర్సింగ్ విధానంలో కాకుండా రెగ్యులర్‌గా నియామకాలు జరపాలని అందులో పేర్కొన్నారు. జనాభా, ఆదాయం ప్రాతిపదికగా రాష్ట్రంలోని 12,962 గ్రామ పంచాయతీలను గ్రేడ్ 1, 2, 2, 4 గ్రేడులుగా.. పునర్వ్యవస్థీకరణ జరిపి సర్వీసు నిబంధనల్లో మార్పు చేయాలని, కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన సెక్షన్లలో ఇబ్బందికరంగా ఉన్న సెక్షన్లకు కొన్ని సవరణలు చేయాలని తెలిపారు. వీటితో పాటు కార్యదర్శులు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన 21 అంశాలను సూచిస్తూ.. ప్రభుత్వం ద్వారా వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు.

రోడ్డుకు ఇరువైపులా చెత్త కుప్పలు



సైదప్పబస్తీలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తా చెదారం



గ్రీన్ వాల్యూ కాలనీ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

దుండిగల్, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ సైదప్పబస్తీ ప్రధాన రహదారితో పాటు రాజధాని స్కూలు రోడ్డుకు ఇరువైపులా కుప్పలుగా చెత్త దర్శనమిస్తుంది. అసలు ఈ కార్పొరేషన్‌లో పారిశుధ్య సిబ్బంది పనులు చేస్తున్నారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సైదప్పబస్తీ మొదలుకుని అదే రోడ్డులో చేపడుతున్న గృహనిర్మాణాలకు సంబంధించి భవన నిర్మాణాల వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. అదే తరహాలో రాజధాని పాఠశాల రోడ్డులో గ్రీన్ వాల్యూ కాలనీ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెత్తకుప్పలు తెప్పలుగా కనిపిస్తోంది. ప్రజలకు కనిపిస్తున్న ఈ చెత్తాచెదారం అధికారులకు ఎందుకు కనిపించడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది.

చెత్త తరలింపు కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నామంటున్న అధికారులు, ప్రజా ప్రజాప్రతినిధుల మాటలు వచ్చి మూటలేనా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమగ్రంగా పరిశీలించి ఈ రోడ్లపై పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఆటో డ్రైవర్ల ముసుగులో రూ.18 వేల దోపిడీ

- ముగ్గురు నిందితుల అరెస్టు
- మూడు సెల్ ఫోన్లు.. ఆటోరిక్షా, కత్తి స్వాధీనం



సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హన్మంతరావు

అమీర్‌పేట, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల ముసుగులో ప్రయాణికుడిని బెదిరించి సుమారు రూ.18 వేలను దోచుకెళ్లిన ముగ్గురు నిందితుల ముఠాను సనత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి మూడు సెల్ ఫోన్లు, ఆటోరిక్షాను స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించారు. సోమవారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుతో కలిసి బాలానగర్ ఏసీపీ హన్మంతరావు వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ కుమార్ నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఆర్‌సీ పురంలో నివాసం ఉంటున్నాడు. వ్యక్తిగత పనిమీద కర్నూల్‌కు వెళ్లిన అభిషేక్ కుమార్ ఈనెల 16వతేదీ అర్ధ రాత్రి ఎంజీబీఎస్‌లో బస్సు దిగాడు. ఇంటికి రావడంకోసం ట్యాక్సీ కోసం ఎదురు చూస్తుండగా ఓ ఆటోలోఉన్న ముగ్గురు అతని వద్దకు వచ్చి తాము ఆర్‌సీ పురం తీసుకుపోతామని చెప్పి బేరం కుదుర్చుకున్నారు. అభిషేక్ కుమార్‌ను ఆటోలో ఎక్కించుకుని ఆర్‌సీ పురం బయలు దేరారు. ఎర్రగడ్డ దాటిన తర్వాత భరత్‌నగర్ నుంచి యూటర్న్ తీసుకుని సనత్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయారు.

ఒంటరిగా ఉన్న అభిషేక్ కుమార్‌ను బెదిరించారు. కత్తి చూపి అతని నుంచి రూ.4 వేల నగదు, మొబైల్ ఫోన్ లాక్కున్నారు. అంతటితో ఆగకుండా ఫోన్ పాస్‌వర్డ్ చెప్పమని బెదిరించి ఫోన్‌పే ద్వారా రెండు దఫాలుగా రూ.1,181, రూ.12,700 ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. మరింత డబ్బు కావాలని భయపెట్టడంతో బాధితుడు తన మిత్రుడైన రోహిత్ పాల్‌కు ఫోన్ చేసి రూ.200లను నిందితుల ఖాతాలోకి బదిలీ చేయించాడు. అనంతరం బాధితుడిని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా సోమవారం భరత్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇందులో ఆటోడ్రైవర్ ఠాకూర్ సురేందర్‌సింగ్(22), బిరాదర్ సంతోష్ (22), షేక్‌హుజైర్ బాబా(23)ను అరెస్ట్ చేశారు. వారి నుంచి ఆటోతో పాటు మూడు మొబైల్ ఫోన్లను, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.


ఫిర్యాదు స్వీకరిస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధుల్లో
అస్తవ్యస్తంగా రోడ్లు
ప్రజావాణిలో ఫిర్యాదులు


ఫిర్యాదు స్వీకరిస్తున్న డీసీ నర్సింహ

కుత్బుల్లాపూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నా ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు బస్తీలు, కాలనీల ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం సర్కిళ్ల కార్యాలయాల్లో కుత్బుల్లాపూర్ డీసీ వి.నర్సింహ, గాజుల రామారం డీసీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో సీపీఐ నాయకులు ఏసురత్నం, నాగయ్య, శ్రీనివాస్ రంగారెడ్డినగర్, గిరినగర్‌లో రోడ్లు దారణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా వాణీనగర్‌లో కొందరు వ్యక్తులు రోడ్డుపైనే కార్లు పార్కింగ్ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు, టౌన్ ప్లానింగ్ నుంచి ఒకటి, ఎలక్ట్రికల్ సంబంధించి ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. అదేవిధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో 8 ఫిర్యాదులు అందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్-4, ఇంజనీరింగ్-4 ఫిర్యాదులు ఉన్నాయి. కార్యక్రమంలో ఈఈ లక్ష్మీగణేశ్, ఏఎంసీ కృష్ణ, ఏఈ లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థుల కెరీర్ మార్గాలపైనే గేమ్ డిజైన్
వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ వైస్ చాన్స్‌లర్ డా.సంజయ్‌గుప్తా


ఈవెంట్‌లో ప్రదర్శించిన గేమ్ ఆన్ డిజైన్

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల కెరీర్ మార్గాలపైనే దృష్టి పెట్టామని వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ వైస్ చాన్స్‌లర్ డా.సంజయ్‌గుప్తా అన్నారు. హైదరాబాద్‌లోని కామిక్ కాన్లో ఈనెల 15 నుంచి 17 వరకు ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో యానిమేషన్ గేమ్ డిజైన్ ప్రాజెక్టుల ద్వారా ప్రాచీన భారతీయ పురాణాలు, జానపద కథలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైస్‌చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈవెంట్‌కు విచ్చేసిన సందర్శకులు, పాత్ర డిజైనర్లు, వర్చువల్ రియాలిటీ అనుభవాలు గేమ్ డెవలప్‌మెంట్ ద్వారా ఆధునిక సాంకేతిక సృజనాత్మకతతో భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించారని అన్నారు. భారత్‌లో ప్రముఖ క్రియేటివ్ విశ్వవిద్యాలయంగా వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ పేరుగాంచిందని అన్నారు. తమ యానిమేషన్ గేమ్‌డిజైన్ ప్రోగ్రాం భారత దేశంలో మొదటిదిగా నిలిచిన కార్యక్రమం అని అన్నారు. ఈ శిక్షణపై దృష్టి సారించి, డిజిటల్ వినోద భవిష్యత్‌కు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని అన్నారు.


రవాణాశాఖ కమిషనర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

రవాణా కార్మికులకు
సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటోడ్రైవర్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వెంకటేశం, ప్రవీణ్, శ్రీకాంత్, సత్తిరెడ్డి అశోక్, సలీం, మీర్జా రఫత్‌బేగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో రవాణాశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కారణంగా నష్టపోయిన ఆటోడ్రైవర్లను ఆదుకోవాలన్నారు. అలాగే ఓలా, ఉబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లను నిషేధించాలని, ఆటోలకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు దానిని సాధారణ మరణాలకు వర్తింపజేయాలన్నారు. కేంద్రం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఆరుగురు గంజాయి విక్రేతల అరెస్ట్
10 కిలోల సరుకు స్వాధీనం


ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

అల్వాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ నుంచి అల్వాల్‌కు గంజాయి తెచ్చి అమ్ముతున్న ముగ్గురు పాత నేరస్థులతోపాటు కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అల్వాల్ ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ ప్రాంతానికి చెందిన శేఖర్(28), రవినాయక్(25), మధుసూదన్(25) ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి 10 కిలోల గంజాయిని నగరానికి తెచ్చారు. తెచ్చిన సరుకును ఆదివారం రాత్రి గ్రీన్‌ఫీల్డ్ కాలనీలోని నారాయణ స్కూల్ సమీపంలో ఉన్న మైదానంలో బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ ప్రాంతానికి చెందిన కల్యాణ్(23), రాజు(24), నరేష్(25)కు విక్రయిస్తున్నారు. విషయం తెలియడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విక్రయిస్తున్న నిందితులతోపాటు కొనుగోలు చేస్తున్న వారిని మొత్తం ఆరుగురిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

బాలికపై అత్యాచారం కేసులో బైక్ మెకానిక్ అరెస్టు

అల్వాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం చేసిన కేసులో ఓ బైక్ మెకానిక్‌ను అల్వాల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ ప్రాంతానికి చెందిన స్టీఫెన్(21) బైక్ మెకానిక్. వెంకటాపురంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసించే బాలికపై రెండు రోజుల క్రితం అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ మేరకు సదరు బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అత్యాచారానికి పాల్పడిన స్టీఫెన్ ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సైదప్ప బస్తీలో చెత్త కుప్పలు


సైదప్ప బస్తీలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త


గ్రీన్ వాల్యూ కాలనీ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

దుండిగల్, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ సైదప్పబస్తీ ప్రధాన రహదారితో పాటు రాజధాని స్కూలు రోడ్డుకు ఇరువైపులా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. అసలు ఈ కార్పొరేషన్‌లో పారిశుధ్య సిబ్బంది పనులు చేస్తున్నారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సైదప్పబస్తీ మొదలుకుని అదే రోడ్డులో చేపడుతున్న గృహనిర్మాణాలకు సంబంధించి భవన నిర్మాణాల వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా డంప్ చేస్తున్నారు. అదే తరహాలో రాజధాని పాఠశాల రోడ్డులో గ్రీన్‌వాల్యూ కాలనీ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ప్రజలకు కనిపిస్తున్న ఈ చెత్తకుప్పలు అధికారులకు ఎందుకు కనిపించడం లేదని సర్వత్రా చర్చించుకుంటున్నారు. చెత్త తరలింపు కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నామంటున్న అధికారులు, ప్రజా ప్రజాప్రతినిధుల మాటలు తప్ప బస్తీలో పారిశుధ్య నిర్వహణ కొరవడిందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి, రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


రాజధాని స్కూలు రోడ్డులో చెత్తకుప్ప


రాజధాని స్కూలు ఎదురుగా ఉన్న చెత్త

బాలల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి
నిజాంపేట కార్పొరేషన్ మేయర్ నీలారెడ్డి


విద్యార్థులతో మేయర్ ఇతర అధికారులు

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ దుండిగల్ మండల పరిధిలోని కైసర్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర, స్పెషల్ హోం ఫర్ బాయ్స్‌లో బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నిజాంపేట కార్పొరేషన్ మేయర్ నీలారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మేయర్ నీలారెడ్డి, సూపరింటెండెంట్ ఆఫ్ జిల్లా పరిశీలన అధికారి సుజాత గౌతమి, డిప్యూటీ సూపరింటెండెంట్ కాశీవిశ్వనాథ్, సీనియర్ హౌస్‌మాస్టర్ ఉమేష్ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పిల్లల హక్కులను పరిరక్షించడం మన బాధ్యత అన్నారు. సమాజంలో అందరి లాగే చిన్నారులకు హక్కులు ఉంటాయని, ఆ హక్కుల ఉద్దేశం, అభివృద్ధి రక్షణ అన్నారు. సత్ప్రవర్తనతో విద్యాబుద్ధులు అభ్యసిస్తూ భవిష్యత్‌లో ఉన్నతస్థానాలకు ఎదగాలని పిల్లలకు సూచించారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందికి అభినందనలు, పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సదరమ్ హౌస్‌లో నూతన భవనం, పండ్లు, కూరగాయ తోటలను పర్యవేక్షించారు. చేనేత శిక్షణ కేంద్రాన్ని సందర్శించి బ్లాంకెట్లు, కార్పెట్లు, డోర్‌మ్యాట్లు పరిశీలించి వారి నైపుణ్యాన్ని కొనియాడారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శుక్రుత, స్థానికులు సబిత జలందర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఆంజనేయవర్మ, భాస్కరాచారి, మధుకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐడీపీఎల్ జలమండలి కార్యాలయం ఎదుట ఆందోళన


జలమండలి కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్ఎంరెడ్డి కాలనీవాసులు

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ ఎంఎస్‌రెడ్డి కాలనీ ఫేజ్-1లో కొద్ది మాసాలుగా మంజీరా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఈ విషయమై అధికారులకు పలుమార్లు వివరించినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఐడీపీఎల్ జలమండలి కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీ ఫేజ్- 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ కాలనీకి నీటి సరఫరా విషయంలో అధికారుల నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు మాసాలుగా మా కాలనీలో నీటి సరఫరా సరిగ్గా జరుగడం లేదని, నీటి ప్రెషర్ తగ్గిందని పలుమార్లు సమాచారం ఇచ్చినా అధికారులు మొద్దు నిద్ర వీడలేదని అన్నారు. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరోసారి కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా కాలనీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన అధికారులు సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు ధర్నా విరమించారు. ధర్నాలో కాలనీఅసోసియేషన్ సభ్యులు రవీందర్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సత్యరామ్, రవిముదిరాజ్, మునీశ్వర్, రామాంజనేయులు, రమేష్, మాలాద్రి, రాజూ, రాము, చందు, ప్రియ, ప్రసాద్, కాశీనాథ్, రాజిరెడ్డి, సందీప్, నాగరాజు, సుధీర్, రమేష్, శంకరన్న, హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

చోరీకి గురైన 28 సెల్‌ఫోన్ల రికవరీ
బాధితులకు అందజేసిన డీసీపీ


సెల్‌ఫోన్లను పొందిన బాధితులతో డీసీపీ సురేష్‌కుమార్, పోలీసులు

జీడిమెట్ల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనానికి గురైన 28 సెల్‌ఫోన్లను క్రైమ్ సిబ్బంది సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీ చేశారు. సోమవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ కె.సురేష్‌కుమార్ చేతుల మీదుగా బాధితులకు ఫోన్లను అందజేశారు. భవిష్యత్తులో జాగ్రత్తలు పాటించాలని బాధితులకు సూచించారు. సీఈఐఆర్ పోర్టర్ ఇన్‌చార్జి కానిస్టేబుల్ కె.రవినాయక్‌కు రివార్డు ప్రకటించారు. పోయిన సెల్‌ఫోన్లను అందించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో అడిషినల్ డీసీపీ సత్యనారాయణ, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డీఐ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల ముసుగులో రూ.18వేల దోపిడీ
● ముగ్గురు నిందితుల అరెస్టు ● మూడు సెల్ ఫోన్లు.. ఆటోరిక్షా, కత్తి స్వాధీనం



సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హన్మంతరావు

అమీర్‌పేట, నవంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల ముసుగులో ప్రయాణికుడిని బెదిరించి సుమారు రూ.18వేలను దోచుకెళ్లిన ముగ్గురు నిందితుల ముఠాను సనత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి మూడు సెల్ ఫోన్లు, ఆటోరిక్షాను స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించారు. సోమవారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుతో కలిసి బాలానగర్ ఏసీపీ హన్మంతరావు వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ కుమార్ నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఆర్‌సీపురంలో నివాసం ఉంటున్నాడు. వ్యక్తిగత పని మీద కర్నూల్‌కు వెళ్లిన అభిషేక్ కుమార్ ఈనెల 16వతేదీ అర్ధరాత్రి ఎంజీబీఎస్‌లో బస్సు దిగాడు. ఇంటికి రావడంకోసం ట్యాక్సీ కోసం ఎదురు చూస్తుండగా ఓ ఆటోలోఉన్న ముగ్గురు అతని వద్దకు వచ్చి తాము ఆర్‌సీ పురం తీసుకుపోతామని చెప్పి బేరం కుదుర్చుకున్నారు. అభిషేక్ కుమార్‌ను ఆటోలో ఎక్కించుకుని ఆర్‌సీ పురం బయలు దేరారు. ఎర్రగడ్డ దాటిన తర్వాత భరత్‌నగర్ నుంచి యూటర్న్ తీసుకుని సనత్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయారు. ఒంటరిగా ఉన్న అభిషేక్ కుమార్‌ను బెదిరించారు. కత్తి చూపి అతని నుంచి రూ.4వేల నగదు, మొబైల్ ఫోన్ లాక్కున్నారు. అంతటితో ఆగకుండా ఫోన్ పాస్‌వర్డ్ చెప్పమని బెదిరించి ఫోన్‌పే ద్వారా రెండు దఫాలుగా రూ.1,181, రూ.12,700 ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. మరింత డబ్బు కావాలని భయపెట్టడంతో బాధితుడు తన మిత్రుడైన రోహిత్ పాల్‌కు ఫోన్ చేసి రూ.200లను నిందితుల ఖాతాలోకి బదిలీ చేయించాడు. అనంతరం బాధితుడిని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా సోమవారం భరత్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇందులో ఆటోడ్రైవర్ ఠాకూర్ సురేందర్ సింగ్(22), బిరాదర్ సంతోష్ (22), షేక్‌హుజైర్ బాబా(23)ను అరెస్ట్ చేశారు. వారి నుంచి ఆటోతో పాటు మూడు మొబైల్ ఫోన్లను, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని, అవసరమైన ప్రతి ఒక్కరూ దాన్ని వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్ అన్నారు. స్థానికంగా ఉంటూ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బసంతి భాయి ప్రకాష్‌గౌడ్, డి.కృష్ణ, జె.నారాయణ రాజు(ఒక్కొక్కరికి)కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కులను శ్రీశైలంగౌడ్ ఆయన నివాసంలో సోమవారం అందించారు. కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడి, మల్లం శ్రీనివాస్, సంజయ్‌కుమార్, మోతే శ్రీనివాస్, గుమస్తా మధుసూదన్, షాకీర్, రాంరెడ్డి, నరేందర్, తోకల శ్రీను, మోహన్‌రావు పాల్గొన్నారు.


పలు కాలనీల ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్సీ

దుండిగల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తూనే ఉంటానని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీని కలిసి తమ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్థానికుల సమస్యలను వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల విషయమై సంబంధింత అధికారులతో మాట్లాడడం జరిగిందని త్వరలోనే వాటికి పరిష్కారారం లభిస్తుందని అన్నారు.

నేడు ఆర్టీసీ బస్ డిపోల ఎదుట ధర్నా: సీఐటీయూ

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం బస్‌డిపోల ఎదుట చేపట్టబోయే ధర్నాలను విజయవంతం చేయాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ ధర్నాను విజయవంతం చేయాలని జీడిమెట్ల డిపో ఉద్యోగులకు కరపత్రాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు శ్రీనివాస్, గీత, మహేందర్ పాల్గొన్నారు.


అయోధ్యనగర్ సీసీ రోడ్డును పరిశీలిస్తున్న బీజేపీ కార్యదర్శి భరతసింహారెడ్డి


అయోధ్యనగర్ సీసీ రోడ్డు పరిశీలన

దుండిగల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి సోమవారం స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ బస్తీవాసులకు ఎలాంటి ఇబ్బందీ కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

గ్రామకార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి
- పీఆర్ఆర్‌డీ డైరెక్టర్‌కు కార్యదర్శుల వినతి

హైదరాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామకార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ జి.సృజనను తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు సోమవారం పీఆర్ఆర్‌డీ కార్యాలయంలో టీజీపీఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, ఇ.శ్రీనివాస్ తదితురులు డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఔట్‌సోర్సింగ్ విధానంలో కాకుండా రెగ్యులర్‌గా నియామకాలు జరపాలని అందులో పేర్కొన్నారు. జనాభా, ఆదాయం ప్రాతిపదికగా రాష్ట్రంలోని 12,962 గ్రామ పంచాయతీలను గ్రేడ్ 1, 2, 2, 4 గ్రేడులుగా.. పునర్వ్యవస్థీకరణ జరిపి సర్వీసు నిబంధనల్లో మార్పు చేయాలని, కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన సెక్షన్లలో ఇబ్బందికరంగా ఉన్న సెక్షన్లకు కొన్ని సవరణలు చేయాలని తెలిపారు. వీటితో పాటు కార్యదర్శులు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన 21 అంశాలను సూచిస్తూ.. ప్రభుత్వం ద్వారా వాటి పరిష్కారం కోసం కృషిచేయాలని వారు కోరారు.

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే పీఏపై కేసు
● సీఎం రేవంత్‌రెడ్డిపై సోషమీడియాలో అసభ్యకర పోస్టులు
● పోలీసులకు ఫిర్యాదు చేసిన కూన శ్రీశైలంగౌడ్ అనుచరుడు


బండ మల్లేష్

జీడిమెట్ల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పీఏ బండ మల్లేష్‌పై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మన్నే దామోదర్ ఈనెల 16వతేదీన జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు ఫిర్యాదుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరమైన పదజాలంతో బండ మల్లేష్ ఫేజ్‌బుక్, ఇన్‌స్టాలో పెడుతున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు స్వీకరించి ఎమ్మెల్యే వివేకానంద్ పీఏ బండ మల్లేష్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు.

అనుమానాస్పదంగా వివాహిత ఆత్మహత్య?


లావణ్య(ఫైల్)

గాజులరామారం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వివాహిత అనుమానాస్పదంగా ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం పాండుబస్తీకి చెందిన గణపతి, లావణ్య(21) దంపతులు. కుటుంబ సభ్యులతో కలిసి బతుకు దెరువు కోసం శ్రీకాకుళం జిల్లా నుంచి నగరానికి వలసొచ్చి పాండుబస్తీలో నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం భర్త గణేష్ డ్యూటీకి వెళ్లగా ఇంట్లో అత్త, కోడలు ఉన్నారు. అత్తాకోడళ్ల మధ్య మాటమాట పెరిగి ఘర్షణ పడ్డారు. దీంతో మనస్థాపానికి చెందిన లావణ్య ఫ్యానుకు ఉరేసుకుంది. ఆమె ఆత్మహత్యపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సూరారం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.